మంచిర్యాల విద్యార్థి సదస్సులో ప్రసంగిస్తున్న టిఆర్ఎస్ అధ్యక్షుడు కెసిఆర్

జార్ఖండ్ తరహాలోనే తెలంగాణ

మంచిర్యాల,ప్రభాతవార్త: అన్ని వర్గాల ప్రజల రాజకీయ చైతన్యంతోనే ప్రత్యేక తెలంగాణ సాధ్య మౌతుందని తెలంగాణ రాష్ట్ర సమితి అధినేత కె.చంద్రశేఖర రావు అన్నారు. ఒకటి రెండు ఎంపి, ఎమ్మెల్యేల సీట్ల కోసం తెలంగాణ ఉద్యమం కాదని, తెలంగాణలోని అన్ని సీట్లను గెలుచుకుంటే ప్రత్యేక తెలంగాణ దానం తటదే వస్తుందని చెప్పారు. బీహార్ నుండి వేరుపడిన జార్ఖండ్ రాష్ట్ర తరహాలోనే ప్రత్యేక తెలంగాణ సాధ్య మౌతుందన్నారు. తెలంగాణ సాధనలో విద్యార్థి శక్తే కీలకమని, తెలంగాణ ప్రాంతానికి జరుగుతున్న అన్యాయాలపై ఒక్కో విద్యార్థి వంద మంది సైనికుల్లా ప్రజలను చైతన్య వంతులను చేయాలని పిలుపునిచ్చారు. ఆదిలాబాద్ జిల్లా మంచిర్యాలలో మంగళవారం జరిగిన విద్యార్థి సదస్సులో కెసిఆర్ పాల్గొన్నారు. సుమారు గంటసేపు సాగిన ఆయన ప్రసంగంలో కెసిఆర్ తనదైన శైలిలో తెలంగాణకు జరుగుతున్న అన్యాయం గురించి, బాబు, వైఎస్ పాలనలపై ధ్వజమెత్తారు.ప్రముఖ తెలంగాణ కవి,గాయకుడు దేశపతి శ్రీనివాస్ మాట్లాడుతూ 50 యేండ్ల వలస పాలనలో పాలకులు చరిత్రనుకూడా వక్రీకరించారని, స్వాతంత్రం కోసం పోరాడిన ఒక్క సమరయోధుని జీవిత చరిత్ర విద్యార్థుల పాఠ్యపుస్తకాల్లో చోటు దక్క లేదన్నారు. ఈ విద్యార్థి సదస్సులో ఎమ్మెల్యేలు గోవింద్‌నాయక్ (ఖానాపూర్), కెప్టెన్ లక్ష్మీకాంతరావు (హుజురాబాద్), కరీంనగర్ పట్టభద్రులనియోజకవర్గంఎమ్మెల్సీ ఆర్.సత్యనారాయణతదితరులు పాల్గొన్నారు.

తెంటుజయప్రకాశ్‌కు నివాళులు అర్పిస్తున్న చంద్రబాబు

జయప్రకాశ్‌కు బాబు అంతిమ వీడ్కోలు

బొబ్బిలి/తెర్లాం,ప్రభాతవార్త: విజయనగరం జిల్లా తెర్లాం ఎమ్మెల్యే తెంటు జయప్రకాశ్‌కు తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అంతిమ వీడ్కోలు పలికారు. బాడంగి మండలం ముగడ గ్రామంలో అశేష ప్రజావాహిని తరలి రాగా అధికార లాంఛనాలతో తెంటు భౌతిక కాయాన్ని ఊరేగింపుగా స్మశానవాటికకు తీసుకువచ్చారు. రాష్ట్ర సీనియర్ నాయకులు యనమల రామకృష్ణుడు,కింజరాపు ఎర్రన్నాయుడు,యర్రబెల్లి దయాకర్ రావు, చింతకాయల అయ్యన్నపాత్రుడు, కిమిడి కళా వెంకటరావులతో పాటు ఉత్తరాంధ్రాకు చెందిన తెలుగుదేశం ప్రముఖులు, సీనియర్ నాయకులతో పాటు అభిమానులంతా పెద్దపెట్టున జయప్రకాశ్‌అమర్ రహేఅంటూ శోకతప్త హృదయాలతో నినాదాలు చేశారు. తెంటు స్వగ్రామమైన ముగడకు చంద్రబాబు మంగళవారం ఉదయం సరిగ్గా 11.50 నిమిషాలకు హెలికాప్టర్‌లో చేరుకొని ఆయన భౌతిక కాయానికి పుష్పగుచ్ఛం వేసినివాళులు అర్పించారు.అనంతరం చితి వద్దకు వెళ్లి అక్కడ కూడా కడసారిగా వీడ్కోలు పలికారు.

బిడిఎస్ రెండోసంవత్సరం ఫలితాలు వెల్లడి

విజయవాడ,ప్రభాతవార్త: డాక్టర్ ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ గత ఏడాది అక్టోబర్, నవంబర్‌లో జరిగిన బిడిఎస్ రెండవ సంవత్సరం ఫలితాలు ప్రకటించింది. వర్సిటీ జాయింట్ రిజిస్ట్రార్ ఎ.ఎస్.మూర్తి ఒక ప్రకటన విడుదల చేస్తూ ఈనెల 18వ తేదిలోగా రీటోటలింగ్‌కు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఒక్కొక్క సబ్జెక్టుకు రూ.500 చెల్లించాల్సి వుంటుందని, దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు ఫిబ్రవరి 4,5,6 తేదీలలో నిర్ణీత సమయంలో తమ జవాబు పత్రాలు పరిశీలించుకోవచ్చనితెలిపారు.ఫలితాలకోసంయూనివర్సిటీవెబ్‌సైట్‌లో http:/ntruhf.ap.nic.in చూడవచ్చునని తెలిపారు.

అమెరికాలోని డెట్రాయిట్‌లో చిరంజీవి రాజకీయ రంగప్రవేశం చేయాలని కోరుతూ జరిగిన సమావేశం

అమెరికాలో 'చిరు' ప్రభంజనం

ఒంగోలు,ప్రభాతవార్త: అమెరికాలో కూడా చిరు ప్రభంజనం మంచు తుపానులా వీస్తోంది. ప్రోగ్రెసివ్ తెలుగు ఫోరం ఆధ్వర్యంలో ఏర్పడిన 'చిరు ఫర్ ఎ.పి.' కార్యక్రమం అమెరికాలోని డెట్రాయిట్‌లో ఆదివారం జరిగింది. ఫార్మింగ్ టన్ (హౌస్ ఆఫ్ ఇండియా)లో జరిగిన ఈ సమావేశంలో చిరంజీవి శ్రేయోభిలాషులు, ప్రముఖ ప్రవాసాంధ్రులు ప్రసంగించారు. కొన్ని వందల మైళ్ళ దూరం నుంచి వచ్చి ఈ సమావేశంలో పాల్గొనడం విశేషం. ప్రస్తుత సామాజిక, రాజకీయ వాతావరణం ప్రక్షాళన జరగాలని సమావేశం అభిప్రాయపడింది. అవినీతి అడుగడుగునా వేళ్ళూనుకుపోయిందని, దుర్మార్గాలు పెచ్చరిల్లిపోతున్నాయని, ఇప్పుడున్న ఏ పార్టీని ప్రజలు నమ్మే స్థితిలో లేరని సమావేశంలో పాల్గొన్న వక్తలు వెల్లడించారు. చిరంజీవి రాజకీయ ప్రవేశం ద్వారా ప్రజలకు సుపరిపాలన అందించగలమనే అభిప్రాయాన్ని వక్తలు వెలిబుచ్చారు. అందుకు అమెరికాలోని ప్రవాసాంధ్రుల మద్దతు సంపూర్ణంగా ఉంటుందని ప్రకటించారు. చిరంజీవి ఛారిటబుల్ ట్రస్టు ద్వారా ఎంతోమంది హృదయాల్లో శాశ్వత స్థానం సంపాదించుకున్నారు. కులమతవర్గాలకు అతీతంగా పార్టీ పెడితే విజయం సాధించడం తథ్యమని వొక్కాణించారు. సమావేశంలో రామ్ తాతినేని, ఇంజనీర్ రావ్ సిద్ధం, కన్సల్టెంట్స్ శ్రీనివాస్, సురేష్ సోమిశెట్టి, డెట్రాయిట్‌లోని ప్రముఖులు హాజరై ప్రసంగించారు.

కలహం వద్దు,కలసి ఉందాం

ఎస్‌సి మేథావుల అంతర్మథనం

వార్త ప్రత్యేక ప్రతినిధి / హైదరాబాద్

"కలసి ఉంటే కలదు సుఖం. ఎస్సీ వర్గీకరణ వల్ల మాల-మాదిగల మధ్య కొంత అగాధం పెరిగింది. జనాభా దామాషాలో రాజ్యాధికారంకావాలనే డిమాండ్‌కు అందరం అంగీకరిస్తున్నందున సామాజిక న్యాయం లేదా సర్వీసు రంగంలో రిజర్వేషన్ పంపిణీకి కట్టుబడి ఉంటే ఎస్సీల మధ్య ఐక్యత పెరుగుతుంది. దీంతో రాజకీయంగా బేరమాడే శక్తి అధికమవుతుంది. విభజనతో ఇతర రాజకీయ పార్టీలుఎస్సీలపట్లనిర్లక్ష్యంగావ్యహరిస్తున్నారు. వచ్చే ఎన్నికల నాటికి మన సత్తా చూపాలంటే ఎస్సీల మధ్య ఐక్యత పెరగాల్సిందే" ఎస్సీ మేధావుల అంతర్మథనం ఇది. మాల, మాదిగ కులాలకు చెందిన ఐఎఎస్ అధికారులు(రిటైర్డు వారు కూడా) ప్రత్యేకంగా సమావేశమై ఈ మేరకు తమ ఆలోచనలను కలబోసుకున్నారు. రెడ్డి, కమ్మ కులాధిపత్యం పెరిగిన నేపథ్యంలో రాష్ట్రంలో ఎస్సీ కులాల మధ్య మరింత ఐక్యత పెపొందాలనే ఆకాంక్ష ఈ సమావేశంలో వ్యక్తమైంది. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా పనిచేసి రిటైర్ అయిన కాకి మాధవరావుతో పాటు ఆయా శాఖల్లో పనిచేసిన రిటైర్డు ఐఎఎస్ అధికారులు, ప్రస్తుతం పనిచేస్తున్న ఐఎఎస్ అధికారులు దానం, డిసి రోశయ్య, మునివెంకటప్ప, కొప్పుల రాజు,ఎ. విద్యాసాగర్,దేవయ్య రైల్వే సీనియర్ అధికారి భరత్ భూషణ్, తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

ఎంఆర్‌పిఎస్ నేత మంద కృష్ణ మాదిగతో పాటు కాంగ్రెస్ ఎమ్మెల్యే సాంబయ్య సమక్షంలో జరిగిన ఈ సమావేశం రాజకీయ ప్రాధాన్యతను సంతరించుకుంది. నగరంలోని ఒక హోటల్‌లో సోమవారం రాత్రి దాదాపు నాలుగు గంటల పాటు జరిగిన ఈ సమావేశంలో వారు తమ అభిప్రాయాలను కలబోసుకొని భవిష్యత్తు కార్యక్రమంపై సూత్రప్రాయంగా ఒక అంగీకారానికి వచ్చినట్లు తెలిసింది.

ఎస్సీల వర్గీకరణను అందరూ అంగీకరించాల్సిందేనని మాల కులాల పెద్దలు పెద్దమనస్సుతో దీనికి సుముఖత వ్యక్తం చేస్తే అందరూ కలసి కట్టుగా పనిచేయవచ్చనే అభిప్రాయం వ్యక్తమైంది. ఎస్సీల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం కేటాయిస్తున్న నిధుల్లో ఎక్కువశాతం ఖర్చు చేయడం లేదని,అవి మురిగిపోతున్నా పట్టించుకోవడం లేదని, తమలో అనైక్యత వల్ల ప్రగతికి నోచుకోలేక పోతున్నామనే ఆందోళన వారిలో వ్యక్తమైంది.

సర్వీసు, విద్యా-ఉద్యోగ విషయాల్లో వర్గీకరణ అమలు జరగాల్సిందేనని, ఎస్సీలంతా ఒక తండ్రి బిడ్డలుగా భావించి, రిజర్వేషన్లను పంచుకోవడంలో తప్పులేదని కొందరు వాదించారు. మాదిగలకు కొంత అన్యాయం జరగడంలో మాలల పాత్ర లేదని, ఈ మేరకు నిజాలను పరిశీలించాలని, గతంలో జరిగిన ఈలోటుపాట్లను విస్మరించి ఇక ముందు జనాభా ప్రాతిపదికగానే రిజర్వేషన్లు అమలు చేసుకునేందుకు అందరం అంగీకరించాలనే చర్చ జరిగింది.

వర్గీకరణ అమలువైషమ్యాలకు దారితీసింది.కలసి పోవడం వల్ల ఐక్యత సాధించి, రాజ్యాధికారం సాధించే దిశలో పోరాడాల్సి ఉందనే అభిప్రాయం వ్యక్తమైంది. కోర్టులో ఉన్నందున కేవలం మేధావులతో సమస్య పరిష్కారం కాదని కూడా కొందరు అభిప్రాయపడ్డారు. ఆర్థిక ప్రాతిపదికగా రిజర్వేషన్లు అమలు చేసేందుకు ఉన్న అవకాశాలను పరిశీలించాలనే వాదన కూడా వచ్చింది.

కాగా వికలాంగులు,అత్యధికంగా వెనుకబడినకులాలు (ఎంబిసి) కూడా తమ వెంట నడుస్తాయని మందకృష్ణ మాదిగ ఈ సమావేశంలో వివరించారని తెలిసింది. 'మనలో ఉన్న అనైక్యత వల్ల ఎదురవుతున్న సమస్యలు చాలా ఉన్నాయి. నేను అధికారిగా ఉన్నప్పటి కంటే ఎమ్మెల్యేగా ఉన్న ఈ సమయంలో మన వారి కోసం ఏమి చేయలేకపోతున్నాను. మన పట్ల పాలకులు నిర్లక్ష్యంగా వ్యహరిస్తున్నార'ని సాంబయ్య ఆందోళన వ్యక్తం చేశారు.

బిసిల ఉపకార వేతనాల్లో కోత

మరో బాగోతానికి ఆజ్యం

హైదరాబాద్, జనవరి 8, ప్రభాతవార్త

వచ్చే విద్యా సంవత్సరంలోనూ వెనుకబడిన విద్యార్థులకు పూర్తిస్థాయిలో స్కాలర్‌షిప్పులు అందని పరిస్థితులు పునరావృతం కానున్నాయి. బిసి విద్యార్థులకు సంబంధించినిధుల కేటాయింపు నిమిత్తం అధికారులు రూపొందించిన బడ్జెట్ ప్రతిపాదనల్లోనే భారీగా కోత పడింది. ప్రతిపాదనలదశలోనేకోతపడితే బడ్జెట్‌కేటాయింపుల్లోఏమేరకు నిధులకోత పడుతుందోనన్నఅనుమానాలు వ్యక్తమవుతున్నాయి.పెరుగుతున్న విద్యార్థులకు తగినట్లుగా బడ్జెట్ ప్రతిపాదనలను రూపొందించ లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

ఈనేపథ్యంలో వచ్చే విద్యాసంవత్సరంలోనూ దరఖాస్తుచేసుకున్న బిసి విద్యార్థులందరకూ స్కాలర్ షిప్పులు మంజూరయ్యేఅవకాశంకనిపించడంలేదు. బిసి సంఘాలు, రాజకీయ పార్టీలు బిసి విద్యార్థుల స్కాలర్‌షిప్పులపై ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేశాయి. అయినా రాష్ట్రప్రభుత్వం వీటిని పట్టించుకోలేదనేందుకు ఈప్రతిపాదనలే నిదర్శనం.బిసి విద్యార్థులకు ఉపకార వేతనాలు,మెస్ ఛార్జీల కోసం 330 కోట్లు, హాస్టళ్ల నిర్వాహణ, ట్యూషన్ ఫీజులకు 160 కోట్లు కేటాయించాలని బిసి సంక్షేమ శాఖ ప్రభుత్వానికి సమర్పించిన ప్రతిపాదనల్లో పేర్కొంది.అయితే ఈ మొత్తంపెరుగుతున్నవిద్యార్థులకు అనుగుణంగా లేవనేది గత అనుభవాలు చెబుతున్నాయి.స్కాలర్‌షిప్పుల సమస్య 2005-06 విద్యాసంవత్సరానికిచాలాజటిలమైంది.కారణం విద్యార్థుల సంఖ్య గత సంవత్సరంతో పోల్చితే మూడు లక్షలు పెరగగా,కేటాయింపులు మాత్రం 13కోట్లు తగ్గాయి. 2003- 04 విద్యాసంవత్సరంలో మొత్తం 3,18,076 మంది విద్యార్థులు ఉండగా కేటాయింపులు మాత్రం 76.87 కోట్ల రూపాయలు కేటాయించింది. 2004-05 విద్యా సంవత్స రంలో విద్యార్థుల సంఖ్య 3,51,405మందికిపెరుగగా, కేటాయింపులు మాత్రం 83.30 కోట్లను విడుదల చేసింది. 2005-06లో4,23,506మంది విద్యార్థుల సంఖ్య పెరగ్గా కేటాయింపులు 99.82 కోట్లను కేటాయించి చేతులు దులుపుకుంది. 2006-07 విద్యాసంవత్సరంలో స్కాలర్‌షిప్పుల నిమిత్తం 120 కోట్లు, 2007-08లో 200 కోట్ల రూపాయలను కేటాయించింది.అయితే విద్యార్థుల సంఖ్య మాత్రం గత రెండేళ్లుగా ఏడు లక్షలకు భారీగా పెరిగింది.

వచ్చే విద్యా సంవత్సరానికి ఈ సంఖ్య ఎనిమిది లక్షలకు పైగా చేరుకుంటుందని అంచనా.ఈ పరిస్థితుల్లోవచ్చే బడ్జెట్ ప్రతిపాదనల్లో స్కాలర్‌షిప్పులు, మెస్ ఛార్జీల నిమిత్తం 330 కోట్లు కేటాయించినా, ఇందులో స్కాలర్‌షిప్పులకు దాదాపు 270 కోట్ల రూపాయలు ఖర్చుచేసే అవ కాశం ఉంది.అయితే ఈ ప్రతిపాదనలను ఏమేరకు అంగీ కరిస్తారనేది కూడా అనుమానమేననిఅభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. పెరిగిన విద్యార్థుల సంఖ్యకు సుమారు 350 కోట్ల రూపాయలఅవసరం ఉంటుందని అంటున్నారు. వార్షిక ఆదాయాన్ని పెంచాలని ఎప్పటినుండోవిద్యార్థులు, వారి తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు.వార్షికాదాయాన్ని పెంచడమనేది ప్రభుత్వానికి కొరివితో తలగోక్కున్నట్లే అవుతుందని అధికారవర్గాలు చెబుతున్నాయి. ఇప్పటికే బిసి సంక్షేమ శాఖ అర్హులైన విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు మంజూరు చేయకుండా తప్పించుకుంటోంది.విద్యార్థులసంఖ్యను తగ్గించడం ద్వారా గత రెండేళ్లుగా రాష్ట్రప్రభుత్వం స్కాలర్‌షిప్పుల సమస్యనుండి తప్పించు కునే మార్గాన్ని అవలంబిస్తోంది. ప్రతీ ఏడాదీ పదవ తర గతి, ఇంటర్‌తోపాటు ఇతర ఉన్నత విద్యలో బిసి విద్యా ర్థుల ఉత్తీర్ణత శాతం పెరుగుతోంది.ఫలితంగా ఉపకార వేతనాల కోసం వచ్చే దరఖాస్తుల సంఖ్య కూడా భారీగా పెరుగుతోంది. దరఖాస్తు చేసుకున్న అర్హులైన విద్యార్థులందరికీ స్కాలర్ షిప్పులను మంజూరు చేయకుండా ఏదోసాకుతో దరఖాస్తులను తిరస్కరిస్తోంది. సాంఘిక సంక్షేమ శాఖ స్కాలర్‌షిప్పుల మంజూరులో ఆదాయపరిమితి సడలించింది. కాని బిసి సంక్షేమ శాఖ పాత ఆదాయ పరిమితినే కొనసాగిస్తోంది. సాధారణ కోర్సులకు స్కాలర్ షిప్పులు పొందేందుకు విద్యార్థుల వార్షిక ఆదాయం 33,500రూపాయలు,పిజి,ఉన్నత, సాంకేతిక విద్యార్థులకు 44,500 రూపాయలు నిర్దేశించి దాన్నే ప్రామాణికంగా తీసుకుంది.దాదాపుఏడుసంవత్సరాల క్రితం ఉన్న ధరల సూచికల ఆధారంగా ప్రభుత్వం వీటిని నిర్ధారించింది. దీంతో గత సంవత్సరం బిసి సంక్షేమ శాఖ దాదాపు 20శాతం మంది విద్యార్థుల దరఖాస్తులను తిరస్కరించింది. ఏటా నిత్యావసర వస్తువుల ధరలు, కళాశాలల ఫీజులను పెంచుకుంటూ పోతున్న ప్రభుత్వం, స్కాలర్ షిప్పులు, ఆదాయపరిమితిని మాత్రం పెంచడం లేదు. ప్రస్తుత పరిస్థితుల్లో సాధారణ కోర్సులకు 67 వేలు, పిజి, ఇతర ఉన్నత కోర్సులకు లక్ష రూపాయల ఆదాయ పరిమితిగా నిర్ణయించాల్సిన అవసరం ఉందని విద్యార్థులు అంటున్నారు. ఈ నేపథ్యంలో వచ్చే విద్యా సంవత్సరంలో కూడా బిసి విద్యార్థులకు స్కాలర్ షిప్పుల సమస్య ఏర్పడనుందనే అభిప్రాయం సర్వత్రా వ్యక్తమవుతోంది.

GRE Test
TOEFL iBT
• Most comprehensive course
• Unique root-based training to build strong Vocab
• Special guidance for AWA
☛ Batch starting on 10th Jan.
☛ Enrol Today!
T.I.M.E.
• Ameerpet • Dilsukhnagar
• ECIL 'X' Roads • Kukatpally
• Mehdipatnam • Nallakunta
• Narayanguda • S.R. Nagar
• Secunderabad
Tel: 27898194/5

COUNSELOR / FRONT OFFICE
FLUENT IN ENGLISH
Smart, Self Motivated Graduates Possessing Good Communication Skills and Zeal. Prior Experience in counselling the candidates will be added advantage. Freshers are also welcome. Rush your resume with recent Photograph through Post/Email/Personally within 15 days.
NSIC
Chief Manager (I/C),
NSIC Technical Services Centre,
Kushaiguda, ECIL P.O., Hyderabad - 62
Ph: 27121422, 27126646; Email: ntschy@nsic.co.in

సంక్రాంతి తర్వాతే బిఎస్‌పి కొత్త కమిటీ

హైదరాబాద్, జనవరి 8 ప్రభాతవార్త

సంక్రాంతి పండగ తరువాతనే బిఎస్‌పి రాష్ట్ర కమిటీని ప్రకటించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇటీవల బిఎస్‌పి అధ్యక్షురాలు, యుపి ముఖ్యమంత్రి మాయావతి రాష్ట్ర పర్యటన సందర్భంగా బిఎస్‌పి రాష్ట్ర కమిటీని రద్దు చేసిన విషయం విదితమే. ప్రస్తుతం రాష్ట్ర కమిటి అధ్యక్షుడిగా కత్తిధనరాజ్, ఉపాధ్యక్షులుగా ఎమ్మెల్యే లకే రాజా రావు నియమితులయ్యారు. టిఆర్ఎస్ (ఎన్) పార్టీ మొత్తం ఈనెల 6న బిఎస్‌పిలో విలీనమైంది. ఆ పార్టీకి చెందిన కొంత మంది నాయకులకు బిఎస్‌పిలో స్థానం కల్పించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. కొత్తకమిటీలో రావులఅంజయ్య, గోవిందుగిరి, ఉమాకాంత్, రాధాకృష్ణ దేశ్‌పాండే, ఇంకా ఇతర ముఖ్య నాయకులకు వారి అర్హతను బట్టి స్థానం లభించే అవకాశం ఉందని అంటున్నారు. నల్లా సూర్యప్రకాష్‌ను అధ్యక్షుడిగా తొలగించినంతమాత్రాన ఆయనను డిమోట్ చేసినట్లు కాదని, ఆయనను బిఎస్‌పి జాతీయ కార్యవర్గంలోకి తీసుకున్నామని రాష్ట్ర ఇంచార్జ్ ఎంపి బలహరిబాబు పేర్కొన్నారు. కాగా రాష్ట్రాన్ని రెండుగా విభజించి 21 పార్లమెంట్ నియోజక వర్గాలకు సూర్యప్రకాష్‌ను, మరో 21 నియోజకవర్గాలకు కత్తిధనరాజ్‌ను ఇంచార్జులుగా నియమించారు. తెలంగాణ ఉద్యమ కమిటి నిర్మాణం కూడా త్వరలో ప్రకటించనున్నారు. ఈ కమిటీకి కన్వీనర్‌గా ఎంపినరేంద్రను నియమించాలని మాయావతి సూచించారని తెలిసింది.ఇదిలా ఉండగా ఇటీవల మాయావతితో సమావేశమైన ఎంపినరేంద్ర, బిఎస్‌పిలో చేరడానికి ఎంపి పదవికిసైతం రాజీనామా చేసేందుకు సిద్ధపడ్డారు. అయితే బిఎస్‌పికి వెలుపలి నుంచి మద్దతుఇవ్వవలసిందిగామాయావతి నరేంద్రకు సూచించారు.

తొందరపడి రాజీనామా చేయవద్దని నరేంద్రకు నచ్చజెప్పారు.పార్లమెంట్‌కు నరేంద్ర వెలుపలి నుంచి బిఎస్‌పికి మద్దతు ఇస్తున్నందువలన ఆ పార్టీ బలం 20కి పెరిగింది. మొత్తానికి తెలంగాణ ప్రధాన అంశంగా బిఎస్‌పిరాబోయే రోజుల్లో తనబలాన్ని పెంచుకునేందుకు,రాష్ట్రంలో విస్తరించేందుకుప్రయత్నిస్తున్నది. ముఖ్యంగా దీని కోసం ఎంపి నరేంద్రకున్న వ్యక్తిగతమైన పలుకుబడిని, పరిచయాలను ఉపయోగించుకోవాలని యోచిస్తున్నారు.బిఎస్‌పి నూతన అధ్యక్షుడు ధనరాజ్ గుంటూరు జిల్లాకు చెందిన వారు. రెండు ప్రాంతాల మధ్యసమతుల్యంసాధించడానికేనరేంద్రను తెలంగాణ ఉద్యమ కమిటీ కన్వీనర్‌గానియమించాలని బిఎస్‌పి అధిష్ఠాన సూచించిందని అంటున్నారు.

అక్రమనిర్మాణాల క్రమబద్ధీకరణకు ప్రత్యేక 'సెల్'

ముగ్గురు అధికారులతో పర్యవేక్షణ

హైదరాబాద్, జనవరి 8, ప్రభాతవార్త

అక్రమ భవన నిర్మాణాలక్రమబద్ధీకరణ ప్రక్రియను పర్యవేక్షించడానికి రాష్ట్ర స్థాయిలో ప్రభుత్వం ప్రత్యేక 'సెల్'ను ఏర్పాటు చేసింది. ముగ్గురు అధికారులతో కూడిన ఈ సెల్ అన్ని మున్సిపాలిటీల్లోని పరిస్థితిని రోజు వారీగా సమీక్షించనుంది.అలాగే ఆయా మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో కూడా ఈ సెల్‌లను ఏర్పాటు చేయనున్నారు.ఈ నెల మొదటితేదీ నుంచి రాష్ట్రంలో క్రమబద్ధీకరణ జీవో అమల్లోకి వచ్చిన విషయంతెలిసిందే. 60 రోజుల పాటు అంటే ఫిబ్రవరి ఆఖరి వరకు క్రమబద్ధీకరణకు గడువుఉంది.ఆ లోపు అక్రమ కట్టడాలు కలిగిన వారు తమ దరఖాస్తులను చేసుకోవాల్సి ఉంది. అయితే క్రమబద్ధీకరణ ప్రక్రియలో అనేక అనుమానాలు నెలకొనడంతో వాటిని నివృత్తి చేసే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నది.అందులో భాగంగా ఆంధ్ర ప్రాంతానికి చెందిన మున్సిపల్ కమిషనర్లతో వైజాగ్‌లో ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసి చర్చించారు. తర్వాత హైదరాబాద్‌లో తెలంగాణ ప్రాంతంలోని మున్సిపల్ కమిషనర్లతో సమావేశాన్ని నిర్వహించారు.

క్రమబద్ధీకరణలో పాటించాల్సిన పద్ధతులు,ఈ ముసుగులో అక్రమాలు జరగకుండా తీసుకోవాల్సిన చర్యలకు సంబంధించి ఈ సమావేశాల్లో చర్చించారు.అలాగే ఈపథకం పట్ల ప్రజల్లో సరైన అవగాహన కల్పించడానికి వీలుగా ప్రచార కార్యక్రమాలను చేపట్టాలని కూడా నిర్ణయించారు. ఈ పథకం అమలును ఎప్పటికప్పుడు పర్యవేక్షించడానికి ప్రత్యేక సెల్‌ను ఏర్పాటు చేశారు. రాష్ట్ర మున్సిపల్ పరిపాలన శాఖ కమిషనర్ పరిధిలో పనిచేసే ఈ సెల్‌లో ముగ్గురు అధికారులను నియమించారు. ప్రాంతాల వారీగా ఒక్కో అధికారి ఈ పథకాన్ని పర్యవేక్షించనున్నారు. ముఖ్యంగా ఈ పథకం కింద వస్తున్న దరఖాస్తులు, వాటి పరిశీలన వంటి విషయాలపై ఈ సెల్ దృష్టిని కేంద్రీకరించనుంది. రోజు వారీగా ఆయా మున్సిపాలిటీల్లో వచ్చే దరఖాస్తుల వివరాలను ఈ సెల్ సేకరించనుంది. అలాగే వచ్చిన దరఖాస్తుల నుంచి క్రమబద్ధీకరణ అనుమతినిచ్చే వివరాలను కూడా ఈ సెల్ సమీక్షించనుంది.

బ్యాంకుల తీరు మారాలి

హైదరాబాద్,జనవరి 8ప్రభాతవార్త

బ్యాంకింగ్ రంగం సరైన సేవలందించకపోతే ఖాతాదారులు ఎంత కృంగిపోతారో ఇటీవల తనకెదురైన చేదు అనుభవమే అందుకు ఉదాహరణ,అని డివికె నాగేంద్ర బాబు అనే ప్రవాస భారతీయుడు ఆవేదన వ్యక్తం చేశారు. నెల్లూరు లోని కెనరా బ్యాంకు అధికారులు తనను ఎన్నోరకాలుగా ఇబ్బందులకుగురిచేశారని పేర్కొన్నాడు.అమెరికాలో నివాసముంటున్న నాగేంద్రరావు నెల్లూరు జిల్లా వాకాడ వద్ద50 ఎకరాలలో ఆక్వా కల్చర్ అభివృద్ధి పర్చడానికి ఎస్‌బిఐనుంచి60శాతం, కెనరా బ్యాంకు నుంచి40శాతంచొప్పునమొత్తం 1.4కోట్లరూపాయలరుణంతీసుకున్నాడు. కాని

ప్రవాసభారతీయుని ఆవేదన

ఆ తరువాత భారీగా నష్టాలు వచ్చి లిక్విడేషన్‌కు వచ్చింది. ఆక్వాఆస్తులను లిక్విడేటర్ అమ్మగా వచ్చిన 7.5 లక్షలను డెబిట్ రికవరీ ట్రిబ్యునల్ లో డిపాజిట్ చేయడంవంటి పరిణామాలు జరిగాయి.ఈ క్రమంలో వన్‌టైమ్ షటిల్‌మెంట్ చేస్తే డబ్బు చెల్లిస్తానని ముందుకు వచ్చిననాగేంద్రరావుఆ ప్రకారం చెల్లించాల్సిన రూ. 66లక్షల మొత్తంరుణాన్నిచెల్లించి ఈరెండు బ్యాంకులలోని డాక్యుమెంట్లను ఇవ్వాలని కోరారు.ఎస్‌బిఐ డాక్యుమెంట్లు ఇవ్వగా బ్యాంకు మాత్రం ఇవ్వకుండా ఇబ్బందుల పాలు చేసింది.అంతకుముందు ఆస్తులు అమ్మి డిఆర్‌టి లో జమ చేసిన 7.5లక్షలు వడ్డీతో కలిపి 10లక్షలుకాగా ట్రిబ్యునల్ ఎస్‌బిఐకి 6లక్షలు, కెనరా బ్యాంకుకు 4లక్షల చొప్పున చెల్లిస్తూ చెక్‌లు ఇచ్చాంది. కానీ ఆచెక్ చెల్లక పోతే ఎలా అని కొర్రీపెట్టిన కెనరాబ్యాంకు డాక్యుమెంట్లు ఇవ్వడానికి నిరాకరించింది.కానిఅప్పటికే తన భూమిని వేరేవారికి అమ్మి ఎలాగూ ఆ డాక్యుమెంట్లు వస్తాయికాబట్టి రిజిస్ట్రేషన్ చేయించి తిరిగి అమెరికా వెళ్లడానికి టిక్కెట్ కూడా రిజర్వు చేయించుకున్న నాగేంద్రరావుకు బ్యాంకు అనుచిత వైఖరితో తీవ్రఆందోళనకు గురయ్యారు. ట్రిబ్యునల్‌ఇచ్చినచెక్‌చెల్లదనడం బావ్యం కాదని చెప్పినా వారువినిపించుకోలేదు. అదే రోజు ఆయన అమెరికా వెళ్లవలసి వున్నందున 4లక్షలు బ్యాంకులో డిపాజిట్ చేసిదాక్యుమెంట్లను తీసుకున్నాడు.

ద్వాదశ దినకర్మ

స్వస్తిశ్రీ సర్వజిత్ నామ సం॥ర మార్గశిర బ॥ సప్తమి తేది:
30-12-2007 ఆదివారము రోజు రాత్రి 11.00లకు
కాకులవరము వెంకట్‌రెడ్డి Retd. D.S.P. గారు
పరమపదించినారు అని తెలుపుటకు చింతించుచున్నాము.
వీరి ద్వాదశ దినకర్మ తేది: 10-01-2008న గురువారం
ఉ.11.00గం.లకు మా స్వగృహము యందు జరుగును. కావున మీరు కార్యక్రమములో పాల్గొని వారి ఆత్మకు శాంతి చేకూర్చగలరని కోరుచున్నాము.

కీ॥శే॥కాకులవరము వెంకట్‌రెడ్డి
Retd. D.S.P

కార్య స్థలము: ఇనం. 3-10-20/11,
గోఖలేనగర్, రామంతాపూర్, హైదరాబాద్ - 13.
ఫోన్: 27038093, సెల్: 9440626615.

బాధాతప్త హృదయాలతో...
బావమరుదులు:
★శ్రీనివాస్‌రెడ్డి ★గోవర్ధన్‌రెడ్డి
★దామోదర్‌రెడ్డి ★వెంకటలక్ష్మారెడ్డి

డా॥బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం
ప్రొ.జి. రామ్‌రెడ్డి మార్గ్, రోడ్ నెం. 46 జూబ్లీహిల్స్,
హైదరాబాద్ - 500 033

ప్రవేశ ప్రకటన
M.Phil & Ph.D లో పరిశోధనా కార్యక్రమాలు
(2008-09)

దిగువ ప్రోగ్రాములలో ప్రవేశం కొరకు అర్హులైన అభ్యర్థుల నుండి డా.బి. ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం, వారు దరఖాస్తులు కోరుచున్నారు.

2008-09 విద్యాసంవత్సరం కొరకు ఎకనమిక్స్, హిస్టరీ, పొలిటికల్ సైన్స్, పబ్లిక్ ఎడ్మినిస్ట్రేషన్, సోషియాలజి, ఇంగ్లీష్, కామర్స్, బిజినెస్ మేనేజ్‌మెంట్ మరియు మ్యాథమేటిక్స్‌లో M.Phil. Ph.D ప్రోగ్రామ్స్

అర్హత :

M.Phil : i) గుర్తించబడిన విశ్వవిద్యాలయం నుండి సంబంధిత సబ్జెక్ట్‌లో లేదా ఏదేని ఇతర అనుబంధ సబ్జెక్ట్ (ఆమోదిత జాబితా ప్రకారం) కనీసం 50%తో (SC/ST అభ్యర్థులకు 40%) మాస్టర్స్ డిగ్రీ కలిగిన అభ్యర్థులు **లేదా** ii) గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం/ సంస్థ నుండి కనీసం రెండవ తరగతిలో మాస్టర్స్ డిగ్రీకి సమానమైన ఏదేని ఇతర విద్యార్హత **లేదా** iii) అభ్యర్థి NET/SLET లో ఉత్తీర్ణుడై ఉండాలి.

Ph.D : i) సంబంధిత సబ్జెక్ట్‌లో M.Phil డిగ్రీ **లేదా** RPC ఆమోదించిన సబ్జెక్ట్స్ జాబితా నుండి అనుబంధ సబ్జెక్ట్ **లేదా** ii) పార్టు -I అనగా డా. బి. ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం లేదా యూనివర్సిటీ గ్రాంట్స్ కమీషన్ గుర్తించిన ఏదేని ఇతర విశ్వవిద్యాలయం నిర్వహించిన M.Phil ప్రోగ్రాం యొక్క కోర్స్ పనిని మొత్తంలో అభ్యర్థి కనీసం 60% మార్కులను పొంది ఉండాలి **లేదా** iii) అభ్యర్థి సంబంధిత సబ్జెక్టులో లేదా గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుండి ఆమోదిత ఏదేని ఇతర సబ్జెక్టులో కనీసం 50%తో (SC/ST అభ్యర్థులకు 40%) మాస్టర్స్ డిగ్రీ కలిగి ఉండాలి మరియు అత్యున్నతమైన రీసెర్చ్ పనిని పూర్తిచేసినట్లు తగిన రుజువును దాఖలు చేయాలి. అనగా "డిపార్ట్‌మెంట్ స్థాయి కమిటీ సూచించిన మరియు RPC ఆమోదించిన ప్రామాణిక జర్నల్స్‌లో కనీసం 2 రీసెర్చి పేపర్స్ యొక్క ప్రచురణ" **లేదా** iv) అభ్యర్థి NET/SLET లో ఉత్తీర్ణుడై ఉండాలి.

కాలవ్యవధి :

M.Phil : ఎ) పార్ట్-టైం ప్రాతిపదికన అభ్యర్థులు వారి M.Phil కొరకు పనిచేయుదురు. బి) ఈ ప్రోగ్రాం కాలవ్యవధి 1 1/2 సంవత్సరం ఉంటుంది. అందులో కోర్సు పనికి 6నెలలు మరియు మిగిలిన 1 సంవత్సరం సిద్ధాంత వ్యాసం తయారు చేసేందుకు కేటాయించబడును. సి) అభ్యర్థి నిర్ణీత కాలవ్యవధిలో సిద్ధాంత వ్యాసాన్ని దాఖలు చేయలేకపోతే అతను/ఆమెకు కేసు యొక్క బాగోగుల పై ఆధారపడి సమయం పొడిగించబడును. (1 సంవత్సరం కంటే మించరాదు)

Ph.D : ఎ) అభ్యర్థి అతని/ఆమె Ph.D కోసం పార్ట్‌టైం/పూర్తి కాల పద్ధతిపై పని చేయుదురు. బి) M.Phil డిగ్రీ కలిగిన వారికి **లేదా** పార్ట్ -I అనగా Dr. BRAOU వారు **లేదా** ఏదేని ఇతర గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం వారు నిర్వహించిన M.Phil ప్రోగ్రాం యొక్క కోర్స్ పనిలో కనీసం 60% మార్కులు పొందిన వారికి Ph.D అధ్యయనం కోసం కనిష్టకాల వ్యవధి, ప్రవేశ తేది నుండి 2సం.లు ఉండును. మరియు ఇతరులు అందరికీ 3సం.లు థీసిస్ దాఖలు చేయుటకు క్రమానుగతంగా గరిష్టంగా 4సం.లు మరియు 6సం.ల వరకు అనుమతి ఇవ్వబడును.

మాధ్యమం : M/Phil ప్రవేశ పరీక్ష కోర్సుపని మరియు సిద్ధాంత వ్యాసాల కొరకు పరీక్షా మాధ్యమం **ఆంగ్లంలో** ఉంటుంది. లాంగ్వేజస్ విషయంలో మాధ్యమం సంబంధిత లాంగ్వేజ్ లేదా **ఆంగ్లం** ఉంటుంది. Ph.D: ప్రీ Ph.D పరీక్ష మరియు థీసిస్ కొరకు మాధ్యమం ఆంగ్లంలో ఉంటుంది.

దరఖాస్తు ఫారాన్ని ఎలా పొందాలి ? M.Phil మరియు Ph.D కోసం దరఖాస్తుతో పాటు ప్రాస్పెక్టస్‌ను విశ్వవిద్యాలయప్రధాన కార్యాలయం, రోడ్ నెం. 46, జూబ్లీహిల్స్, హైదరాబాద్ - 500 033 వారి నుండి అన్ని పని రోజులలో ఉ. 11గం. నుండి సా. 5.00గ.ల మధ్య స్వయంగా పొందవచ్చును. అందుకు గాను రిజిస్ట్రార్, డా.బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం, హైదరాబాద్ వారి పేర రూ. 200/- మొత్తానికి తీసిన డిమాండ్ డ్రాఫ్ట్‌ను దాఖలు చేయవలెను. మరియు సరియైన పూర్తి చిరునామా మరియు పిన్‌కోడ్ ఇస్తూ లిఖిత పూర్వక అభ్యర్థన పత్రంతో పాటు హైదరాబాదు వద్ద చెల్లించబడేలా "రిజిస్ట్రార్ డా.బి. ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం, హైదరాబాద్" పేరిట తీసిన రూ. 230/- లకు క్రాస్డ్ డిమాండ్ డ్రాఫ్ట్‌ను పంపిస్తూ సంచాలకులు, స్టూడెంట్ సర్వీసెస్ డా.బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం, రోడ్ నం. 46, జూబ్లీహిల్స్, హైదరాబాద్ - 500 033 వారి నుండి తపాలా ద్వారా కూడా దరఖాస్తును పొందవచ్చును. ఏదేని తపాలా జాప్యానికి విశ్వవిద్యాలయం బాధ్యత వహించదు.

దరఖాస్తు ఫారాల అమ్మకానికి మరియు పూర్తి చేసిన వాటి దాఖలుకు చివరి తేది : ఫిబ్రవరి, 11, 2008

ప్రకటన నెం. 76/ Dr.BRAOU/PR/08 సం/- రిజిస్ట్రార్